భూ భారతిని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి బ్యూరో ఏప్రిల్ 15, ప్రభాతవార్త : 'భూభారతి'ని సమర్థవంతంగా, క్షేత్రస్థాయిలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు రెవెన్యూ అధికారులకు పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్లో రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. ఈ నెల 17 నుంచి 30 వరకు మండలాలవారీగా అవగాహన సదస్సులు వుంటాయన్నారు . నూతన భూభారతి పోర్టల్ ను ఓపెన్ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ... ప్రభుత్వ ప్రతిష్టాత్మక నూతన భూ చట్టం భూభారతిని సమర్థవంతంగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని అధికారులు ఆదేశించారు. భూభారతి రైతుల సమస్యలు పరిష్కరించి, భూముల వివాదాలు లేకుండా జిల్లాను తీర్చిదిద్దా లని అన్నారు. రైతులు కార్యాలయాల చుట్టూ, అధికారుల చుట్టూ తిరగకుండా ఉండేందుకు భూభారతిని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా,గ్రామ, మండల ,జిల్లా స్థాయిలో రైతులు ప్రజలు లేవనెత్తే సందేహాలకు అర్థమయ్యే భాషల్లోని సమాధానాలు చెప్పి , భూ సమస్యలకు పరిష్కారాలు చూపాలని, రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. రైతులు ఈ అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలనీ అన్నారు .

బేస్‌మెంట్ లెవర్ పూర్తయిన ఇళ్లకు రూ.1లక్ష చెక్కులు అందించిన సిఎం

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

బేస్‌మెంట్ లెవల్ పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు హైదరాబాద్‌లోని సచివాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి మంగళవారం రూ 1లక్ష చెక్కులను పంపిణీ చేశారు.బేస్‌మెంట్ పూర్తయిన వారిలో సిద్దిపేట జిల్లా కోహెడ మండలం పోరెడ్డిపల్లి గ్రామం దబ్బేట రాజవ్వ,సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామం గోపగోని లచ్చవ్వలకు సిఎం స్వయంగా చెక్కులు పంపిణీ చేయగా లబ్దిదారులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ గరీమాఅగర్వాల్‌ను కలిసి చెక్కులను చూపించి సంతోషం వ్యక్తం చేశారు. గరీమా అగర్వాల్ మాట్లాడుతూ చెక్కులు తీసుకున్న ఇరువురికి శుభాకాంక్షలు తెలిపారు.ఇప్పటి వరకు జిల్లాలో 2667 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని అందులో 606 ముగ్గ పోయగా 156 ఇండ్లు బేస్‌మెంట్ లెవల్ వచ్చాయన్నారు.కార్యక్రమంలో హౌజింగ్ పిడి దామోదర్‌రావు,ఆయా మండలాల ఎంపిడివోలతో పాటు పంచాయతీ రాజ్ ఏఈలు తదితరులు ఉన్నారు.

రహదారులపై ధాన్యం ఆరబోయొద్దు

-మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: రహదారులపై ధాన్యం ఆర బోసి రోడ్డు ప్రమాదాలకు కారణం కావద్దని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యలయంలో ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రహదారులపై ధాన్యం అరబోసి రోడ్డు ప్రమాదాలుకు కారణం కావద్దని అన్నారు. రహదారులపై వరి ధాన్యం ఆరబెట్టడం వల్ల రోడ్లు ఇరుకుగా మారి రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. అదేవిధంగా ధాన్యంపైకి ఏదైనా మోటార్ సైకిల్ వెళితే స్కిడ్ అయ్యి పడే అవకాశం ఎక్కువ ఉంటుందని, దాని వలన వాహనదారులు తీవ్రగాయాల పాలవుతారని అన్నారు. రాత్రి సమయంలో ధాన్యాన్ని రోడ్ల పైన పెద్ద ఎత్తున ధాన్యం కుప్పలగా చేసి ఉంచడం, ఆ కుప్పల చుట్టూ పెద్ద బండరాలను ఉంచుతున్నారని, ధాన్యం కుప్పలను, బండరాలను గమనించని వాహనదారులు రోడ్డు ప్రమాదలకు గురయ్యి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఇటీవల చాలా జరిగాయని అన్నారు. ఈ విధంగా రోడ్డు ప్రమాదాలకు కారణమైన వ్యక్తుల పైన కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. రోడ్డు ప్రమాదాలకు కారణమైన వ్యక్తుల పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు సహకరించి ఎవరి పోలల్లో వారు కల్లాలను ఏర్పాటు చేసుకొని ధాన్యాని ఆరబెట్టుకోవాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సూచించారు.

పార్టీ ఆవిర్భావ సభకు కమిటీల ఏర్పాటు

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

25 ఏళ్లు పూర్తి చేసుకున్న బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన వరంగల్ రజతోత్సవ బహిరంగ సభకు రెండు కమిటీలను మంగళవారం ఎన్నుకున్నట్లు మాజీ మంత్రి ,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తెలిపారు. బహిరంగ సభ ఒక ప్రత్యేకత చాటుకునేలా వెయ్యి మంది యువతతో ర్యాలీ నిర్వహించి పాదయాత్ర కమిటీతో పాటు వాహనాల కమిటీలను నియమించారు. ఈ కమిటీకి సమన్వయ కర్తగా పూజల వెంకటేశ్వర్‌రావు, సభ్యులు ప్రభాకర్ వర్మ, కోల రమేష్, శ్రీహరియాదవ్, భూమయ్య, కిషన్‌రెడ్డి, మహేష్‌లను నియమించారు. అంతేకాకుండా సిద్దిపేట నుండి సభకు వెళ్లేందుకు వాహనాల ఏర్పాటుకు బిఆర్ఎస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరాం, వేణుగోపాల్‌రెడ్డి, హుస్సేన్‌లను నియమించారు. సభకు వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని వివరించారు.

రజతోత్సవ సభకు కూలీ పని చేసిన యువత విభాగం...

వరంగల్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 27న నిర్వహించబోయే పార్టీ రజతోత్సవ సభకు నిధుల సేకరణకు పార్టీ యువత విభాగం యూత్ ఒక్క రోజు కూలీలుగా మారారు.మాజీ మంత్రి హరీష్‌రావు పిలుపు మేరకు ఈ కూలీ కార్యక్రమం నిర్వహించగా గౌరి మిర్చి బండి వద్ద కూలీ పని చేయగా యజమాని రూ 3000లు అందించారు.కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షులు నిమ్మ నజినికాంత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, బాబే, రాము, సాయి, ప్రేమ్, వెంకటేష్, సతీష్ తదితరులు ఉన్నారు.

రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయాలి

-వ్యకాస జిల్లా కార్యదర్శి మల్లేశం

మాట్లాడుతున్న మల్లేశం

కొల్చారం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: కొంగోడు గ్రామ శివారులోని సర్వే నెంబర్ 209లోగల భూమిలో కాస్తులో ఉన్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.మల్లేశం అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ కొంగోడు గ్రామ శివారులోని సర్వే నెంబర్ 209లోగల భూమిలో కాస్తులోఉన్న రైతులకు భూమిని ప్రభుత్వ భూమిగా గుర్తించి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 70 సంవత్సరాల నుండి కాస్తులో ఉన్నారని చెప్పారు. 2012 జూన్ 23న రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు సర్వే చేసి రెవెన్యూ భూమిగా గుర్తించారని, అప్పటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వ అధికారులు రెవెన్యూ భూమిగా గుర్తించి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం భూమి 93 ఎకరాలు సర్వేలో తేలిందని అన్నారు. 2012 సంవత్సరంలో సర్వే చేసి ఇప్పటి వరకు అధికారులు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వకుండా కావాలనే ఆపినట్టు తెలుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. 2018లో నర్సాపూర్ ఆర్డీవో రెవెన్యూ భూమిగా సర్టిఫికెట్ ఇష్యూ చేశారని అన్నారు. మళ్ళీ స్థానిక తహశీల్దార్ ఇది ఫారెస్ట్ ల్యాండ్ అని చెప్పడం దుర్మార్గంగా ఉందన్నారు. ఫారెస్టు, రెవెన్యూకు సర్వేజరిగిందని రికార్డ్‌తో చూపించినా అధికారులకు అర్థం కావడం లేదని అన్నారు. ఇది కావాలని రెవెన్యూ అధికారులు కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు మళ్లీ సర్వే చేసి కొంగోడు గ్రామ రైతులకు రెవెన్యూ భూమిగా గుర్తించి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చి రైతు భరోసా, రైతుబీమా పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దామానించ దాసు మాదిగ, దుర్గయ్య మాదిగ, సామాన్య, దామరంచ లక్ష్మి, సత్తెమ్మ, సరే యాదగిరి, యేసయ్య, మల్లేశం, శేఖులు, వినోద తదితరులు పాల్గొన్నారు.

సిపిఆర్‌తో పసిపాప ప్రాణాలను కాపాడిన మెడికల్ టెక్నిషియన్

కొండపాక, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :

నెలలు నిండక ముందే పుట్టిన పసి పాపా, తల్లి ప్రాణాలను పాకాడిని 108 సిబ్బంది. కొండపాక శివారులోని ఒక ఫాం హౌజ్‌లో పనిచేస్తున్న ఒరిస్సాకు చెందిన త్రివేణికి 9 నెలలు నిండక ముందే పురిటి నొప్పులు రావడంతో భర్త సురేందర్ మంగళవారం 108 వాహనానికి సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న 108 మెడికల్ టెక్నిషియన్ మహేందర్, పైలెట్ రమేష్ సంఘటన స్థలానికి చేరుకొనేటప్పటికి 6 నెలలకే పురిటి నొప్పులు అధికమై తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న మహిళను అంబులెన్స్‌లోకి ఎక్కించే పరిస్థితిలేకపోవడంతో మహేందర్ ఇంట్లోనే అమెకు సుఖప్రసవం చేశారు. పుట్టిన బిడ్డ తక్కువ బరువుతో ఎలాంటి చలనం లేకపోవడాన్ని గుర్తించిన అతడు 108 ప్రధాన కార్యాలయంలోని డాక్టర్ పార్థసారథి సలహాలు, సూచనల మేరకు పాపకు సిపిఆర్ చేసినట్లు తెలిపారు. సిపిఆర్‌తో పసిపాపాలో తిరిగి చలనం రావడంతో తల్లి, బిడ్డకు అవసరమైన ప్రథమ చికిత్సను అందిస్తూ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ తల్లి, బిడ్డను పరీక్షించిన వైద్యులు ఎలాంటి ప్రమాదం లేదని తెలిపినట్లు చెప్పారు. నెలలు నిండకముందే పుట్టినందువల్ల పసిపాపకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలిపినట్లు అతడు వివరించారు. నెలలు నిండకుండా 6 నెలలకే పుట్టిన బిడ్డకు సిపిఆర్ చేసి ప్రాణం పోసిన మహేందర్‌పై వైద్యులు, ప్రజలు ప్రశంసల వర్షం కురించారు. త్రివేణికి ఇదే మొదటి కాన్పు అని, పుట్టిన పాప మగబిడ్డ అని తెలిపారు.

తాగునీటి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త: తాగునీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ప్రజావాణి హాలులో వేసవిలో తాగునీటి సరఫరా, ఇందిరమ్మ గృహ నిర్మాణాల పురోగతి విషయాలపై అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డిఆర్ఓ భుజంగరావు, హౌసింగ్ పీడీ మాణిక్యం సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్స్, ఎంపీడీవోలు, ఎంపిఓలతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం పూర్తి చేసుకోని వర్షాలు వచ్చేవరకు తాగునీటి సరఫరా అంశంపై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రత్యేక సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళిక,నీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలు, నీటి పునరుద్ధరణ వివరాలు తెలియజేయాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి అవసరమైన అన్నిరకాల ఏర్పాట్లు పూర్తిచేసి సన్నద్ధంగా ఉన్నామని అన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి



మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

క్షేత్రస్థాయి నుంచి రెగ్యులర్ ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి తాగునీటి ఇబ్బందులు తొలగించి, ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, తాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలని, ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు తాగునీరు సరఫరా అవుతున్న హ్యాబిటేషన్స్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి రిపోర్టు అందించాలన్నారు. అవసరమైన మేర సిబ్బందిని నియమించుకొని భూగర్భ జలాల నీటి స్థాయిని ఎప్పటికప్పుడు గమనిస్తూ జిల్లాలో అవసరమున్న వారికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలను ఎంపిక చేయాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామంనుండి లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని, జాబితా ప్రకారం విచారణకు గెజిటెడ్ అధికారులను విచారణ అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. ప్రతి గెజిటెడ్ అధికారికి 200 మంది లబ్ధిదారుల జాబితా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి రోజు కనీసం 25 మంది లబ్ధిదారుల విచారణ చేపట్టి ఇట్టి ప్రక్రియను 8 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమీషనర్స్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే

ధాన్యాన్ని విక్రయించాలి మద్దతు ధర పొందాలి

-ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలారెడ్డి

కొండాపూర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలారెడ్డిలు అన్నారు. మంగళవారం మల్కాపూర్, తొగర్‌పల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17 శాతం తేమ, తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 2320, సన్న రకం వరి ధాన్యానికి రూ. 500 బోనస్ కలిపి రూ. 2820 రైతుకు లభిస్తుందన్నారు. దొడ్డు రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ. 2300 పొందాలని సూచించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొంది ఆర్థికంగా లాభ పడాలని సూచించారు. తరుగుతో రైతులను మోసం చేయకుండా ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తుందన్నారు. రైతులను కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులకు గురిచేయకుండా ధాన్యాన్ని సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు, సొసైటీ చైర్మన్‌లు పవన్ కుమార్, రాజు, సిడిసి చైర్మన్ గడీల రామ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎల్. శ్రీకాంత్ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, బిఆర్ఎస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మల్లేశం, రాంచంద్రయ్య, ప్రేమానందం, తహసిల్దార్ అశోక్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏవో గణేష్ పాల్గొన్నారు.

అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మున్సిపాలిటీ మే 15, ప్రభాతవార్త : అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని సంగారెడ్డిజిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, మునిసిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో వేసవిలో తాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 21 వరకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామా, మండల ప్రత్యేక అధికారుల సమన్వయంతో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఇప్పటికే జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా చేసిన గ్రామాలు కాకుండా జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారుల గుర్తింపు చేయ లని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న దానిలో అర్హతగల వారిని గుర్తించాలన్నారు. లబ్ధిదారులకు లిస్టును మే 2వ తేదీన ప్రకటిస్తామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇళ్లతోపాటు 20 శాతం అదనంగా జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం కేటాయించిందన్నారు. వేసవిలో తాగునీటి అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, పిడి

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

హౌసింగ్ చలపతిరావు, అడిషనల్ డిఆర్‌డిఓ బాలరాజు, ఎంపీడీవోలు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు చేయాలి

సంగారెడ్డి మున్సిపాలిటీ ఏప్రిల్ 15, ప్రభాతవార్త : జిల్లాలో ఉన్న ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారుల ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... జిల్లాలో 34 సంఘాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని, అందులో 11 మత్స్య పారిశ్రామిక సంఘాలకు బ్యాలెట్ బాక్సుల ద్వారా ఎన్నికలు నిర్వహించబడతాయని, మిగిలిన 23 ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల హ్యాండ్ రైజింగ్ ద్వారా అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుక రెవెన్యూ అధికారులకు తగు సూచనలు జారీచేశారు. జిల్లాలో ఏవైనా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉంటే గుర్తించి, పోలీస్ సిబ్బందిని నియమించాలని పోలీస్ శాఖను ఆదేశించారు. ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యేవరకు ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, అదనపు ఎస్పీ సంజీవ్‌రావు, జిల్లా మత్యశాఖాధికారి ఆర్ ఎల్ మధుసూదన్, డి పి ఓ సాయిబాబా, డిసిఓ కిరణ్ కుమార్, ఆర్‌డిఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఈటల రాజేందర్‌తో మాట్లాడుతున్న సాయిరెడ్డి రాంరెడ్డి

మెదక్, మల్కాజిగిరి ఎంపిలను కలిసిన సాయిరెడ్డి రాంరెడ్డి

మర్కుక్, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త): ఉమ్మడి మెదక్,మల్కాజిగిరి ఎంపిలు రఘునందన్‌రావు, ఈటల రాజేందర్‌లను మంగళవారం బిజెపి మర్కుక్ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డితోపాటు పలువురు బిజెపి నేతలు కలిశారు. ఈ సందర్భంగా సాయిరెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమం, పార్టీ భవిష్యత్తు కోసం ఎంపిలతో మాట్లాడినట్లు తెలిపారు. ఆపదలోఉన్న బిజెపి కార్యకర్తలకు అండగా ఉండడంతో పాటు ఆదుకోవాలని వారిని కోరినట్లు తెలిపారు. ఆయనతోపాటు బిజెపి నాయకులు ఉన్నారు.

మాజీ నక్సలైట్ కుటుంబాన్ని పరామర్శించిన విమలక్క

హుస్నాబాద్ రూరల్,ఏప్రిల్ 15,ప్రభాతవార్త : మాజీ నక్సలైట్ రిక్కల సహదేవ్ కుటుంబాన్ని మంగళవారం విప్లవ సంస్కృతోద్యమ ప్రజా కళాకారులు విమలక్క పరామర్శించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సమసమాజం కోసం పోరాడటమే సహదేవులాంటి అమరులకు సరైన నివాళి అన్నారు.దండకారణ్యంలో ఆపరేషన్ ఖదర్ పేరుతో రక్తమోడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని ఈ సందర్భంలో నక్సల్స్,ప్రభుత్వానికి మధ్య చర్చలు జరిపి ప్రజా సమస్యల పరిష్కారం జరిపితేనే అమరవీరుల కళలు నెరవేరినట్లు అన్నారు.

సహదేవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుర్పిస్తున్న విమలక్క

నీట మునిగి యువకుడి మృతి

పాపన్నపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ప్రమాదవశాత్తూ నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సాలం చెరువులో మంగళవారం జరిగింది. ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం... మండల పరిధిలోని నర్సింగరావుపల్లి తండాకు చెందిన లూనావత్ గోపాల్(39) బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నాడన్నారు. ఈనెల 12వ తేదీన ఇంట్లో నుంచి వెళ్లి పాపన్నపేట గ్రామ శివారులోని సాలం చెరువులో స్నానం చేసేందుకు వెళ్లగా ప్రమాదాశాస్తు నీట మునిగి మృతి చెందాడన్నారు. మృతుడి భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ వివరించారు.

అదుపు తప్పిన బైక్-ఒకరి మృతి

చౌటకూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని శివంపేట గ్రామ శివారులోని 161వ జాతీయ రహదారిపై సోమవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తిగా గాయాలయినట్లు పుల్‌కల్ ఎస్ఐ పాటిల్ క్రాంతి కుమార్ పేర్కొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం.. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం రామోజీపల్లి గ్రామానికి చెందిన తంతెల సాయిరాజ్ (30), దంతెల బాలయ్య (39)లు బతుకు దెరువు నిమిత్తం హైద్రాబాద్‌లో ఉంటున్నారు. స్వగ్రామమైన రామోజీపల్లిలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని టిఎస్35ఏ 3639) ద్విచక్ర వాహనంపై తిరుగు ప్రయాణం అవుతున్న తరుణంలో మోటారు బైక్ అదుపుతప్పి డివైడర్‌ను బలంగా ఢీకొట్టారన్నారు. ప్రమాదంలో బాలయ్య అక్కడికి అక్కడే మృతి చెందగా సాయిరాజ్‌కు స్వల్ప గాయాలయ్యాయన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎసై వివరించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

శివ్వంపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : ఆర్టీసీబస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన శివ్వంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామానికి చెందిన శితల వెంకటేశం, సుమలత దంపతులు బైక్ పై బందువులు ఆసుపత్రిలోఉండగా పరామర్శించేందుకు బయలుదేరారు. శివ్వంపేట మండలం దొంతి గ్రామ శివారులో ప్రధానరహదారిపై ఎదురెదురుగా బస్సు, బైక్ ఢీ కొనడంతో వెంకటేశం అక్కడికక్కడే మృతిచెందగా, అతని భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఆరా తీశారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

అక్కన్నపేట, ఏప్రిల్ 15,ప్రభాతవార్త: దుబాయ్ పంపిస్తానని డబ్బులు తీసుకుని మధ్యవర్తి మోసం చేయడంతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పోతారం(జే) పరిధిలోని తుర్కవానికుంటలో సోమవారం రాత్రి జరిగింది.వివరాల్లోకి వెళ్తే తుర్కవానికుంటకు చెందిన శ్రీనివాస్‌రెడ్డి(38) వ్యవసాయ కూలీ. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అ

మెడికల్ బిల్లులు త్వరగా మంజూరు చేయాలి

-పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్‌శర్మ

గజ్వేల్, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త): ఉపాధ్యాయ, ఉద్యోగుల మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులను త్వరగా పరిశీలన చేసి పంపించాలని పిఆర్‌టియు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్‌శర్మ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్‌లోని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ అన్నపూర్ణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ అన్నపూర్ణ, అడిషనల్ డైరెక్టర్ జయశ్రీతో సమస్యల గురించి చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు మెడికల్ బిల్లులలో జాప్యం జరగకుండా చూడాలన్నారు. అనంతరం సూపరింటెండెంట్ అన్నపూర్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఏ ఇబ్బందులు లేకుండా మెడికల్ బిల్లులు మంజూరుచేసి పంపిస్తామని తెలిపారు. ఇదిలా వుండగా ఇటీవల సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన అన్నపూర్ణ, అడిషనల్ డైరెక్టర్ జయశ్రీలకు పిఆర్‌టియు డైరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి తీగుళ్ల లింగం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దొమ్మాట జానకిరామ్‌రెడ్డి, ఊడెం వేమారెడ్డి, కుకునూరు శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పబ్బ వెంకటేష్, రాయపోల్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

ఎమ్మెల్యే దిష్టి బొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), ఏప్రిల్ 15, ప్రభాతవార్త: పైసలు పెట్టి సంతలో పశువుల మాదిరిగా ఎమ్మెల్యేలను కొని ప్రభుత్వాన్ని పడగొట్టాలని చెప్పిన ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డిని అరెస్టు చేసి పదవి నుండి బర్తరాఫ్ చేయాలని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాతూరి వెంకట స్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలురి కమలాకర్ పేర్కొన్నారు. మంగళవారం అక్బర్‌పేట భూంపల్లిలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రజా ప్రభుత్వాన్ని కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలతో కుమ్మక్కై పైసలు పెట్టి ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాన్ని పడగొడతామని ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు, కాంగ్రెస్ నాయకులు గుండా శంఖర్, పెరిక మధు, ఏలూరి దాయాకర్ రెడ్డి, పాతూరి శ్రీనివాస్ గౌడ్, బ్యాగరి నవీణ్, కమటం మల్లేశం, అన్నబోయిన చంద్ర శేఖర్, బొమ్మెర శ్రీధర్ గుప్త, బాత్తే వెంకటేష్, అబ్బుల లోకేష్‌గౌడ్ రెడ్డి బాల్‌నర్సింలు, బత్తుల దయాకర్, ప్రభాకర్‌చారీ, వెంకట్‌యాదవ్ పాల్గొన్నారు.

రాయపోల్‌లో...

ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న దృశ్యం

రాయపోల్, ఏప్రిల్ 15ప్రభాతవార్త : దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్ అన్నారు. మంగళవారం రాయపోల్‌లోని గజ్వేల్ –దౌల్తాబాద్ రహదారిపై దుబ్బాక ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పారిశ్రమికవేత్తలు కాంగ్రెస్ పాలనలో విసుకు చెంది ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని,అవసరమైతే ఎమ్మెల్యేలను కొనుగోలుచేసి ప్రభుత్వాన్ని కూలగొట్టాలని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. తక్షణమే ప్రభుత్వానికి క్షమాపణ చెప్పా లని లేకుంటే కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

హత్నూర ఏప్రిల్ 15, ప్రభాతవార్త : మండలం పరిధిలోని దౌల్తాబాద్ దేవులపల్లి హత్నూర చందాపూర్ సిరిపురం,కొన్యాల పన్యాల కాసాల లింగాపూర్ గోవిందరాజు పల్లి నస్తీపూర్ గ్రామాలలో ఐకెపి, హత్నూర సొసైటీ, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రా లను మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతలక్ష్మారెడ్డి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు బిఆర్ఎస్ నాయకులు దేవేందర్‌రెడ్డి రాంచంద్రారెడ్డి దామోదర్‌రెడ్డి, నరసింహారెడ్డి, గొల్ల కృష్ణ, పండుగ రవి, దూడి పోచయ్య, ఎంపీడీవో శంకర్, హత్నూర సొసైటీ సీఈఓ శ్రీనివాస్, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి

సంగారెడ్డి మున్సిపాలిటీ ఏప్రిల్ 15, ప్రభాతవార్త: నాయీ బ్రాహ్మణులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయి బ్రాహ్మణ సేవా సంఘం సంగారెడ్డి అధ్యక్షులు లకుడారం మాణిక్ ప్రభు, ప్రధాన కార్యదర్శి శ్రీశైలంలు పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జడ్పీ హాల్లో సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హక్కుల కోసం సంఘ సభ్యులు అంతా కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయ, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, ఉపాధ్యక్షులు రంజోల్ ప్రభు, కోశాధికారి శేఖర్, మురారినాయి, స్వాగత ప్రభు, పెంటయ్య, వీరన్న, చేర్యాల ఆంజనేయులు, సత్యం, ఆంజనేయులు, చరణ్, రాము, పాండు, అనిల్, రాజు, నర్సింలు, రాజు, సతీష్, నిరంజన్, హనుమంతు, చక్రాల శ్రీనివాస్, సంగమేష్, మహేష్ పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రామచంద్రారెడ్డి

హత్నూర ఏప్రిల్ 15, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా కొన్యాల గ్రామానికి చెందిన బి.రామ్ చంద్రారెడ్డి నియమితులయ్యారు. మంగళవారం హత్నూర మండలం మంగాపూర్‌లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కొన్యాల గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డిని హత్నూర మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి నియమించారు. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ లో జరిగే భారీ బహిరంగసభ ను విజయవంతం చేయడం కొరకు ఏర్పాటుచేసిన సన్నాక సమావేశంలో భాగంగా సునీతా లక్ష్మారెడ్డి నాయకులకు, కార్యకర్తలకు దిశనిర్దేశం చేశారు. హత్నూర మండలం నుండి వరంగల్ సభకు పెద్దఎత్తున జనసమీకరణ చేయాలన్నారు. పార్టీ ఆవిర్భావించి 25ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను జరిపేందుకు సన్నాహాలు ఇప్పటి నుంచే గ్రామాల వారిగా సన్నాహక సమావేశం పెట్టుకోవాలని నేతలకు సూచించారు. అలాగే ప్రతీ గ్రామంలో జెండా ఆవిష్కరించి, జనసమీకరణ చేసి సభకు వచ్చే విధంగా ప్రణాళికలు చేసుకొని సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ ఉమ్మన్న గారి దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వావిలాల నర్సింలు, దామోదర్ రెడ్డి, శివశంకర్ రావు, శ్రీకాంత్, కృష్ణ, దూడి పోచయ్య, అర్జున్, మధు, అజ్జు,,సురేష్ గౌడ్, శంకర్, ఆశయ్య, రమేష్ గౌడ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను తప్పకుండా నెరవేరుస్తాం

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి ఏప్రిల్15,ప్రభాతవార్త;

తెలంగాణరాష్ట్రప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యేకసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం తలకొండపల్లి మండలంలోనీ వెంకటాపూర్ తండాలో జై బాబు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకురి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమాన్ని కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలతోకలిసివెంకటాపూర్‌తాండ, వెంకటాపూర్, పెద్దూర్ తాండ,దేవునిపడకల్,పడకల్,లింగరాపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చినహామీల మేరకు ప్రతిఒక్కసంక్షేమఅభివృద్ధి కార్యక్రమాలను పూర్తిస్థాయిలో నెరవేర్చుతామని,రైతుబంధు,ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువశక్తి ద్వారా స్వయం ఉపాధి రుణాలు ఇస్తామని ఆయన తెలిపారు. అనంతరం పడకల్ గ్రామంలో సింగల్‌విండో ఆధ్వర్యంలో పొద్దుతిరుగుడు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి జోగు రమేష్, దేవుని పడకల్ మాజీ సర్పంచ్ శ్రీశైలం, రవీందర్, అజీమ్, శ్రీశైలం

కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

డేవిడ్, కృష్ణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

70వ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు

గుమ్మడిదల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: మండల పరిధిలోని ప్యారానగర్, నల్లవల్లి ప్రాంతాలలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ (ఎంఎస్‌డబ్ల్యూ) నిర్మాణానికి వ్యతిరేకంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారంతో 70వ రోజుకు చేరుకున్నాయి. గుమ్మడిదలలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద, నల్లవల్లి గ్రామంలో దీక్షలు కొనసాగుతున్నాయి. స్థానిక ప్రజలు, రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున ఈ దీక్షల్లో పాల్గొంటూ నిరసనను తెలుపుతున్నారు. రిలే నిరాహార దీక్షలో అనంతారం గ్రామ యాదవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, కుమార్‌గౌడ్, సదానంద రెడ్డి, మొగులయ్య, శ్రీనివాస్, మద్ది బాల్‌రెడ్డి, మోహన్ రెడ్డి, జె. బాల్‌రెడ్డి, బిక్షపతిరెడ్డి, యాదిరెడ్డి, గోపాల్, సూర్యనారాయణ, యాదయ్య, రాజు, రామిరెడ్డి, పెంటయ్య, మహేష్, వెంకటేష్, నర్సింగ్ రావు, ప్రవీణ్, సాయికుమార్, దుర్గయ్య, శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

పోచమ్మ తల్లికి బోనాల జాతర

అల్లాదుర్గం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మండల కేంద్రంలో శ్రీ భేతాళ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పోచమ్మ తల్లికి బోనాలను డప్పు చప్పుళ్లతో డోలు వాయిద్యాల నడుమ, బ్యాండ్ మేళాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారిని నైవేద్యంగా సమర్పించారు. గ్రామంలోని ఆయా ఇండ్ల నుంచి మహిళలు బోనాల ఎత్తుకుని సామూహికంగా గోవింద నామస్మరణతో ఆలయానికి చేరుకున్నారు. యువకులు, శివసత్తుల వారు నృత్యాలు చేస్తుండగా కొనసాగిన బోనాల ఊరేగింపు భక్తి పారవశ్యంతో కొనసాగింది. బోనాలతో ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయం చుట్టూ 5 ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాలను సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. బోనాల ఊరేగింపు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగేలా ఆలయకమిటి బాధ్యులు తగు చర్యలు తీసుకోగా పోలీసులు బందోబస్తును నిర్వహించారు.

పటాన్‌చెరులో 272 చెక్కుల పంపిణీ

పటాన్‌చెరు, ఏప్రిల్ 15,ప్రభాతవార్త: కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు నేడు నిరుపేదలకు వరంగా మారాయని శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యా లయంలో 272 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన రెండు కోట్ల 72 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ ప్రభాకర్, మాజీ జడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానంద్, వెంకట్ రెడ్డి, షేక్ హుస్సేన్, ఆయా మండలాల తహసిల్దార్లు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న స్వామి ఉత్సవాలు

హవేలీఘనపూర్, ఏప్రిల్ 15,ప్రభాతవార్త: మండల పరిధి ఔరంగబాద్‌లో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మల్లన్న స్వామి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు మల్లన్నకు నాగేల్లి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జెన్‌టియులో టెక్నికల్ 2K25 పెస్ట్

చౌటకూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవాలను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నిర్వహించే 13వ టెక్నికల్ 2K25 పెస్ట్ ఉత్సవాలను మంగళవారం ప్రారంభం అయ్యాయి. ప్రిన్సిపాల్ నరసింహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయా విభాగాలకు సంబంధించిన ఇన్నోవేషన్‌ను ప్రారంభించారు. మూడు రోజుల పాటు కొనసాగే కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు విద్యార్థులు ప్రాజెక్టుల రూపంలో తీయరు చేసి ప్రదర్శించనున్నారు. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఎర్త్‌క్విక్ రెసిస్టెంట్ బిల్డింగ్ దాని పనితీరు, భూకంపాలకు సంబవించినప్పుడు భవనాలు ఎలా తట్టుకోవాలో అవిష్కరణలో ప్రదర్శించారు.

ఈ నెల 16, 17 తేదీలలో పలు ఈవెంట్‌లు జరుగనున్నాయి. ఈనెల17న ఫెస్ట్ ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాఘవేందర్‌రావు, ఆయా విభాగాధిపతులు, సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ డిపార్టుమెంట్ అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

కొండాపూర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: మండల పరిధిలోని అనంతసాగర్‌లో అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం అంగన్‌వాడీ నాలుగు కేంద్రాల చిన్నారులకు యానివల్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతసాగర్ మాజీ ఉప సర్పంచి ఇంద్రారెడ్డి చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందించారు. నేటి బాలలే రేపటి బావి పౌరులని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్‌లు సునంద, అరుణ, నాగరేఖ, సరిత, మాజీ విద్యా కమిటీ చైర్మన్ రామకృష్ణ, అంగన్‌వాడీ ఆయాలు ఉన్నారు.

వీరభద్రేశ్వరుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

న్యాల్‌కల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని మరియంపూర్ గ్రామంలోగల శ్రీవీరభద్రేశ్వరస్వామి జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాలను పురస్కరించుకుని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆలయానికి చేరుకోగా ఆలయ కమిటీ అధ్యక్షులు, సభ్యులు స్వాగతం పలికి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్నూర్ రవీందర్, మాజీ మండల అధ్యక్షులు ఎల్‌చెల్ నర్సింహారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు రవికుమార్, మాజీ సర్పంచ్ రాజు పాటిల్, మల్‌రెడ్డి, నాయకులు మిథున్‌రాజ్, లోకేష్ పాటిల్, అశోక్ పాటిల్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

దేవిదాస్‌ను పరామర్శించిన చంద్రశేఖర్‌రెడ్డి

కంగ్టి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎన్కెమూరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిదాస్ కుమారుడు అనారాగ్యంతో హైదరాబాద్ మదీనాగూడలోని అర్చన అసుపత్రిలో చికిత్స అందుకుంటున్నట్లు తెలుసుకుని మంగళవారం డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకుని పరామర్శించారు. దేవిదాస్ కుమారుడి ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి డాక్టర్లను అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్స అందచేయాలని డాక్టర్లకు చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. అండగా ఉంటామని దేవిదాస్‌కు చంద్రశేఖర్‌రెడ్డి భరోసా కల్పించారు. చంద్రశేఖర్‌రెడ్డి వెంట అంజప్ప, శరణప్ప పవన్ తదితరులు ఉన్నారు.

కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ

మునిపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 44 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం ఏఎంసి చైర్మన్ మంతురి సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లోడి సతీష్‌ల ఆధ్వర్యంలో పంపిణి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ గంగాభవాని, మాజీ ఎంపిపి అధ్యక్షులు రాంరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు పాండు, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

నర్సాపూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు బిజెపి మండల అధ్యక్షుడు నీలి నాగేష్ అన్నారు.మంగళవారం లింగాపూర్‌లో గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పనుల, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అంతేగాక స్వచ్ఛభారత్ నిర్వహించి పలు వీధుల్లో శుభ్రం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకిచ్చే ఆహార పదార్థాల గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మంచి పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు నీలి నాగేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బోయిని రాజు, నాయకులు గుండం శంకర్, బూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, మాజీ వార్డు సభ్యులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో బోర్లు వేయించిన ఉజ్వల్‌రెడ్డి

జహీరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: పట్టణంలోని కాలనీల్లో నెలకొన్న నీటి సమస్యలను పరిష్కరించేందుకు జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్లమెంట్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్‌రెడ్డి తన సొంత నిధులతో బోర్‌లను డ్రిల్ చేయించారు. పట్టణంలోని రాంనగర్‌లో 2, గాంధీనగర్‌లో 1 బోరును వేయించారు. ఆయా కాలనీల్లో బోర్లు డిల్ర్ చేసేందుకు ఉజ్వల్ రెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉజ్వల్‌రెడ్డి తన సొంత నిధులతో ప్రజలు కష్టాలు పడకుండా ఉండేందుకు బోర్లు డ్రిల్ చేయిండం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పి నరసింహారెడ్డి, కే భీమయ్య, జమ హర్షద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సదాశివపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే చింత ప్రభాకర్; టిజి ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, డైరెక్టర్లు విఠల్‌రెడ్డి,శేఖర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన్న, ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

బొక్కస్‌గాం సొసైటీ కార్యాలయంలో...

సిర్గాపూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బొక్కస్‌గాం సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగలవారం డిసిసిబి డైరెక్టర్, సొసైటీ చైర్మన్ గుండు వెంకటరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటరాములు మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యంను మధ్య దళారులకు అమ్ముకుని ఆగం కావొద్దని, కొనుగోలు కేంద్రంకు తరలించి ఆర్థికంగా లబ్దిపొందాలని మండల రైతులకు సూచించారు. కార్యక్రమంలో రైతులు జూర సంగారెడ్డి, బాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రాంరెడ్డి, కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ జైబాపు జైభీమ్ జైసంవిధాన్ ర్యాలీ

ఘట్‌కేసర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్ పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్ పట్టణంలో జరిగిన జైబాపు జైభీమ్ జైసంవిధాన్ అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏఐసీసీ పిలుపు మేరకు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి ఎదులాబాద్ రోడ్డు మీదుగా గ్రంథాలయ భవనం వరకు అవగాహన ర్యాలీ జరిపారు.

నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలు చేతబూని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ పాదయాత్ర చేశారు. ఈసందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్, జాతా పిత మహాత్మా గాంధీ విగ్రహాలకు నాయకులు పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ ఏఐసీసీ ఆదేశాల మేరకు జైబాపు జైభీమ్ జైసంవిధాన్ అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, మాజీ సర్పంచులు అబ్బసాని యాదగిరియాదవ్, మెడబోయిన వెంకటేశ్, పిసిసి మాజీ కార్యదర్శి కట్టా జనార్దన్‌రెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు

అవగాహన ర్యాలీలో పాల్గొన్న వజ్రేశ్‌యాదవ్, మహేశ్‌గౌడ్, పావని తదితరులు

కొరుబోతు నాగరాజు,వాజీద్,మాజీవార్డుసభ్యులు బొక్కప్రభాకర్‌రెడ్డి, విబి. వెంకటనారాయణ,బర్లదేవేందర్,మామిండ్లచిత్తారీయాదవ్,మీసాల సుధాకర్ రావు, మేడ్చల్ ఎస్‌టీ సెల్ అధ్యక్షులు నానావత్ సురేశ్‌నాయక్, మైనారిటీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఆశ్ర

వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణకు ఉద్యమించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

భవన నిర్మాణ కార్మిక సంక్షమ సంఘం బోర్డు పరిరక్షణ కోసం కార్మికులు ఉద్యమించాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్‌లో ఈనెల 21,22 వ తేదీలలో రంగారెడ్డిలోని శంశాబాద్ ఎయిర్‌పోర్టులో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలకు సంబందించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వార సాధించుకున్న కార్మిక సంక్షేమ బోర్డు నేడు సమస్యల నిలయంగా మారిందన్నారు. కార్మికుల హక్కుల కోసం ఏఐటియూసి నిరంతరం పోరాటాలు నిర్వహింసుందన్నారు. గత కొద్ది రోజులుగా కార్మికులకు లేబర్ డబ్బులు అందడం లేదని ఆన్‌లైన్‌లో తీవ్ర ఇబ్బందులు ప్రజలు ఎదుర్కోంటున్నారన్నరు. కార్మికులకు ఇబ్బందిగా మారిన వేలిముద్ర విధానాన్ని తొలగించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గందె అశోక్, శివ కృష్ణ, బెక్కంటి సంపత్, చంద్రం, మల్లేశం, బిక్షపతి, సురేందర్, తిరుపతి, మల్లేశం, బాలరాజు ఉన్నారు.

డబుల్ బెడ్ రూం సమస్యలను పరిష్కరించండి

వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

చిన్నకోడూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చిన్నకోడూర్‌లో నిర్మించిన 48 డబుల్ బెడ్‌రూంలను బిఆర్ఎస్ నాయకులు తమకు అనుకూలమైన వారికి మాత్రమే కేటాయించారని కేటాయించిన 48 ఇండ్లలో కేవలం 15 కుటుంబాలు మాత్రమే అక్కడ నివాసం ఉంటుండగా మిగతా 33 కుటుంబాలకు చెందిన వ్యక్తులు అక్కడ ఉండడం లేరని కావున ఈవిషయంపై విచారణ జరిపి ఖాళీగా ఉంటున్న ఇండ్ల పట్టాలు రద్దు చేయడంతో పాటు ఆ ఇండ్లను నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరుతూ యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ అధ్యక్షులు బత్తిని గణేష్‌గౌడ్ తహసీల్దార్ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలసి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఫిషర్ మ్యాన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, మైనార్టీ సెల్ మండల కార్యదర్శి సలీం, నాయకులు మహేష్, కోటి, భాస్కర్, మల్లేశంతో పాటు డబుల్‌బెడ్‌రూం నివాసులు ఉన్నారు.

అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సిద్దిపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద మంగళవారం తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ, సివిల్ డిఫెన్స్ ఆధ్వర్యంలో మార్క్ డ్రిల్ నిర్వహించారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వాటిని ఆపేందుకు సిబ్బంది వద్ద ఉన్న సౌకర్యాలను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ గుండయ్యతో కలిసి జిల్లా అగ్ని మాపక అధికారి సందన్న మాట్లాడుతూ ఈనెల 14 నుండి 20వరకు ప్రభుత్వ ఆదేశాలతో అగ్ని మాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడైన అనుకోకుండా అగ్ని ప్రమాదం సంభవిస్తే ప్రజలు ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో ఈ కార్యక్రమం ఉదే ్శశ్యమన్నారు. అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం జరిగితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా 101కు ఫోన్ చేసి స్పష్టంగా చిరునామాతో సహా తమకు తెలపాలన్నారు.

గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి

అంగవాడిల ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

కొండపాక, ఏప్రిల్ 15, భ్రాతవార్త : పోషణ మసోత్సవాల్లో భాగంగా మంగళవారం కుకునూరుపల్లిలో సెక్టార్ లెవెల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు, చిన్న పిల్లలకు అన్న ప్రసన, అక్షరభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. మిలెట్ పోష కాహారంపై అవగహన కల్పించారు. ఎంఈఒ బచ్చలి సత్తయ్య, ఎంపిడిఒలు వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, ఐసిడిఎస్ సిడిపిఒ రమాదేవి, సూపర్‌వైజర్ మాధవి, ఎఎన్ఎం పద్మ, అంగన్‌వాడి టిచర్లు, అశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంఈఒ, ఎంపిడిలు మాట్లాడుతూ గర్భిణీలు తప్పని సరిగా పాలు, గుడ్లు, అకుకురాలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చి పోషకాహారన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై అవగాహన

గజ్వేల్, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త): గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడంవల్ల ఆరోగ్యంగా ఉండడంతోపాటు పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉంటుందని అంగన్‌వాడీ టీచర్ నాగరాణి తెలిపారు. మంగళవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ 5వ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ మహిళలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. 7 నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలకు వెయ్యి రోజులకు సంబంధించిన ప్రాముఖ్యతను తెలియజేశారు. పిల్లలకు చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహారం అందించాలని, దీనిని గోల్డెన్ డేస్ అంటారని అంగన్వాడీ టీచర్ నాగరాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్‌కు చెందిన అంగన్వాడీ టీచర్లు రామలక్ష్మి, ఫర్జానా, రజిత, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

గర్భిణీకి సీమంతం చేస్తున్న అంగన్‌వాడీ టీచర్ నాగరాణి

బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు లక్షమందిని తరలిస్తాం

ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి

బిఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త): బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్ల రజతోత్సవ ప్రస్థానంలో మాజీ సిఎం చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో వరంగల్‌లో ఏర్పాటు చేయనున్న సభ ప్రతిష్టాత్మకమని, ఉమ్మడి మెదక్ జిల్లా లక్ష మందిని సభకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి, ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. వర్గల్, గజ్వేల్‌లో మంగళవారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. గులాబీ పార్టీ అధినేత కెసిఆర్ సారథ్యంలో స్వరాష్ట్రాన్ని సాధించి సగౌరవంగా బిఆర్ఎస్ జెండా రెపరెపలాడుతుండగా ఉమ్మడి మెదక్ జిల్లా నుండి లక్ష మందికి తగ్గకుండా రజతోత్సవ సభకు తరలి రావాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజల కోట్లాది గొంతుకలను ఏకం చేసి సమైక్య పాలకుల కుట్రలు, కుతంత్రాలను తిప్పికొడుతూ ప్రత్యేక రాష్ట్ర కల సాకారంచేసిన ఘనత కెసిఆర్‌ది అన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రాన్ని స్వర్ణ యుగాన్ని తలపించేలా పాలన చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. అన్ని రంగాలలో గజ్వేల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దారని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ ఏర్పాటుచేసిన బస్సుల్లోనే రావాలని, భారీగా జనసమీకరణ చేసి సభను విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, మాజీ వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, నాచగిరి ట్రస్ట్ బోర్డు మాజీ అధ్యక్షుడు కొట్టాల యాదగిరి, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నవాజ్‌మీరా, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు సంతోష్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

మహిళా సంఘాల డబ్బులపై విచారణ జరపాలి

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

మహిళా సంఘాలకు చెందిన రుణాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సంఘాల నుండి సభ్యులను తొలగించి సంతకాలు ఫోర్జరీ చేసిన మెప్మ సిబ్బంది సాయికృష్ణ, రమ్యలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు కోట్ల రూపాయలు లోన్లు పావలా వడ్డీకే అందిస్తుంటే కొంత మంది బిఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కై కోట్లాది రూపాయలు పక్కదారి పట్టిస్తున్నారన్నారు. మహిళా సంఘాల రుణాలు కాజేయాలని చూసిన మెప్మ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. దీని వెనుక ఉన్న అధికారులు నాయకుల పేర్లను సైతం బయట పెట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మధు, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాయసుద్దిన్, నజ్జు, విజయ్ తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కనకయ్యగౌడ్

మర్కుక్, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త): గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తండ కనకయ్యగౌడ్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నర్సన్నపేట, చేబర్తి, శివారువెంకటాపూర్, భవానందపూర్, మర్కుక్‌తో పాటు పలు గ్రామాల్లో ఏఈ రాజేష్‌రెడ్డితో కలిసి పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించే ఉద్దేశంతో పాఠశాలలను సందర్శించినట్లు తెలిపారు. ప్రతి పాఠశాలకు మౌలిక సదుపాయాలతోపాటు అదనపు తరగతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి, నర్సన్నపేట గ్రామ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

సిర్గాపూర్‌లో పోషణ పక్వాడా

సిర్గాపూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 8న ప్రారంభమైన పోషణ పక్వాడ కార్యక్రమంలోఈ నెల 22వ తారీఖు వరకు కొనసాగుతాయని ఎంఈఓ నాగారం శ్రీనివాస్, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్‌శ్రీనివాస్, సిడిపిఓ సుజాతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో గర్భిణి స్త్రీలు, అంగన్‌వాడి టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కోర్పోలులు డిసిఎంఎస్ కేంద్రం ప్రారంభం

చౌటకూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని కోర్పోలు, తార్దనపల్లి గ్రామాల్లో మంగళవారం డిసిఎంఎస్ కేంద్రాలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్, ఆత్మ కమిటి చైర్మన్ మల్లారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ అధికారులు వంశి, మండల నాయకులు ఈశ్వర్‌గౌడ్, పత్తి రాములు, సంజయ్‌కుమార్, సుదనయ్య, నత్తిరెడ్డి, శంకర్, మౌలానా, భాషా, కృష్ణకాంత్, సిత్తారి తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ

జహీరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాలను నివారించుకోవచ్చని జహీరాబాద్ అగ్ని మాపక కేంద్రం అధికారులు అన్నారు. అగ్ని మాపక వారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని బస్టాండు ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పించారు. వేసవవి కాలంలో తరుచూ అగ్ని ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఉంటాయని, అందుకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్‌జాకీర్ హుస్సేన్, ఫైర్ స్టేషన్ అధికారులు, ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాని ప్రారంభించిన ఎమ్మెల్యే

కొండాపూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మల్కాపూర్, మారేపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చింత ప్రభాకర్, టిజి ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరు గాలం కష్టించి పండించిన వరి ధాన్యంను మధ్య దళారులకు అమ్ముకుని ఆగం కాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలనురైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా లబ్దిపొందాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో సొసైటీ చైర్మన్లు పవన్,రాజు, సదాశివపేట మార్కెట్ కమిటి చైర్మన్‌కుమార్, ఆత్మ కమిటి చైర్మన్ వై ప్రభు, తహసీల్దార్ అశోక్, మాజీ ఎంపిపి అధ్యక్షులు విఠల్, మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విష్ణువర్ధన్

ఉచిత శిక్షణను విద్యార్థులు వినియోగించుకోవాలి

ఎబివిపి రాష్ట్ర మహా సంఘటన కార్యదర్శి విష్ణువర్ధన్

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

ఎబివిపి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సంజీవయ్య పారామెడికల్ కళాశాలలో పేద విద్యార్థుల కోసం పాలిసెట్ ఉచిత బోదన కార్యక్రమాన్ని ఎబివిపి రాష్ట్ర మహా సంఘటన కార్యదర్శి విష్ణువర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం అఖిల భారతీయ విద్యార్థి సంఘం ప్రారంభించిన ఉచిత శిక్షణలో విద్యార్థులు క్రమశిక్షణతో మెదులుతూ ఉండాలన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికిచేస్తున్న తీవ్ర అన్యాయంపై పోరాటాలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు లక్ష్మీపతి, ఆదిత్య, జదీష్, పరశురాం, అనీష్, తోకేష్, భాను, శివ, పూర్ణచందర్ గణేష్ ఉన్నారు.

పాతూరులో ఘనంగా ఎల్లమ్మ పెద్దపట్నం

గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త): పాతూరు గ్రామంలో మంగళవారం మర్కుక్ మండల బిసి మోర్చా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బురుజు కింది శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాలు, పెద్దపట్నం వేసి ఎల్లమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎల్లమ్మతల్లి దయతో ప్రతి సంవత్సరం ఎల్లమ్మ పండుగను చేయడం జరుగుతుందని, తల్లి దయతో అందరూ బాగుండాలని తెలిపారు.

సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

టిపిసిసి కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

వెల్దుర్తి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడంతో వారి కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని గిరికల మల్లేశం ఇంట్లో సన్న బియ్యంతో సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, ధనిక బేధం లేకుండా ప్రతి ఒక్కరు సన్న బియ్యాన్ని ఎంతో ఆనందంతో తీసుకొని సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. సన్న బియ్యం పంపిణీతో పేదల కళ్లలో ఆనందం కనబడుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని, అందులో భాగంగానే దశలవారీగా అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు మల్లేశం తో పాటు పలువురు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణకు అధికారులు

సమన్వయంతో పని చేయాలి : ఆర్డీవో

వెల్దుర్తి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:

యాసంగిలో చేపట్టే ధాన్యం కొనుగోళ్ల సేకరణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ప్రాథమిక సహకార సంఘంలో రైస్ మిల్లర్లు, అధికారులతో నిర్వహించిన సమావేశానికి తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఈవోలు, గ్రామపంచా యతీ కార్యదర్శులు, రెవెన్యూ శాఖ అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జీలు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ యజమానులు అందరూ సమన్వయం తో పనిచేసి ధాన్యం సేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. సంబంధిత అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేస్తే ధాన్యం సేకరణ చేపట్టడం కష్ట సాధ్యం కాదన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి లారీలు, ట్రాక్టర్ల ద్వారా వచ్చిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు దింపుకోవాలని ఆయన రైస్ మిల్లర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, డీటీ రాజేశ్వరి, ఏవో ఝాన్సీ, సొసైటీ చైర్మన్ అనంత రెడ్డి, సీఈవో సిద్దయ్య, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి

గజ్వేల్‌లో రాజ్యమేలుతున్న మట్టి మాఫియా

ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త): గజ్వేల్‌లో కాంగ్రెస్ నేతల అండతో మట్టి మాఫియా రాజ్యమేలుతుందని రాష్ట్ర ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం వర్గల్‌లో పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో గుప్త రాజుల కాలాన్ని గుర్తుచేయగా, అన్నివర్గాలు సంతోషంగా ఉన్నట్లు గుర్తుచేశారు. వర్గల్ శివారులో పరిశ్రమ ఏర్పాటు కోసం గత ప్రభుత్వం 1100 ఎకరాలు కేటాయించగా, గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్లి కాంగ్రెస్ నేతలు అడ్డుకున్నట్లు తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డుల పంపిణీ ప్రజల ముందుకు తెస్తున్నట్లు ఎద్దేవ చేశారు. ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉందన్నారు. అబద్దాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరూ నమ్మడంలేదని, సిఎం రేవంత్‌రెడ్డి అవినీతి పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎంపిపి రమేష్‌గౌడ్, మాజీ జెడ్‌పిటిసి పోచయ్య, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు దేవగనిక నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్, వెంకటేష్‌గౌడ్, మురళిగౌడ్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : ఈఅభ్యాస్ ఐఐటి అకాడమి వారు ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఒలంపియాడ్ పరీక్షలో పట్టణానికి చెందిన సర్ సివి రామణ్ విద్యార్థులు ప్రతిభచూపి రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పాఠశాలకు చెందిన బుర్ర శ్రీనిధి, నాగిరెడ్డి సాయివినేష్‌రెడ్డి ప్రథమ స్థానంలో నిలవగా ఆగస్త్య నందన్, శ్రీచరిత్, అరుష్‌లు ద్వితీయ స్థానం, రక్షిక్, కౌశిక్, మనోజ్ఞరెడ్డి, సంక్లీష్ట్, ప్రీతికలు రాష్ట్ర స్థాయిలో తృతీయ ర్యాంకులు సాధించడం సంతోషంగా ఉందన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు హైదరాబాద్‌లోని భారతీయ విద్యాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖులు సతీష్‌రెడ్డి, డిఆర్‌డివో పూర్వ అధ్యక్షులు జనార్థన్‌రెడ్డి బహుమతులు అందజేసినట్లు తెలిపారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండాలి

జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి

మాట్లాడుతున్న కేడం లింగమూర్తి

హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఉండాలని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి అన్నారు. మంగళవారం రోజున పట్టణంలోని నవభారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పేద విద్యార్థులకోసం ఏబివిపి ఆధ్వర్యంలో ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎబివిపి విద్యార్థి సంఘం ఇలాంటి ఒక మంచి కార్యక్రమం చేపట్టడం సంతోషకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాకేష్, చరణ్, సంతోష్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కరస్పాండెంట్ రవితో పాటు తదితరులు ఉన్నారు.

అగ్నిమాపక సిబ్బంది నీటి ప్రదర్శన

హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని బస్టాండ్‌లో మంగళవారం అగ్నిమాపక సిబ్బంది నీటి ప్రదర్శన నిర్వహించారు. అంతకముందు బస్టాండ్‌లోని ప్రయాణికులకు అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎక్కడైనా అగ్ని ప్రమాదం జరిగినప్పుడు 101కి ఫోన్ చేసి వారి సహాయం పొందాలన్నారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పరమేశ్వర్, వెంకటేశం, వెంకటేశ్వర్‌రెడ్డి, రామన్‌కుమార్, నిఖిల్, సత్యనారాయణ, వెంకటేష్, కమలాకర్ తదితరులు ఉన్నారు.

మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ సలీం

నియామకపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

చిన్నకోడూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా చిన్నకోడూర్‌కు చెందిన మహ్మద్ సలీం మంగళవారం నియమితులయ్యారు. ఆయన నియామకపత్రాన్ని మండల కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షులు మజార్ మాలిక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్‌యాదవ్‌లు నియామకపత్రాన్ని అందజేశ

టేక్మాల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నిమ్మ రమేష్

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

టేక్మాల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మండలపరిధిలోని ఎల్లుపేట గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి మద్దతు ధర పొందాలన్నారు. ఏ గ్రేడ్‌కు రూ.2320. బి గ్రేడ్‌కు రూ.2300, సన్న ధాన్యంకు రూ.500 బోనస్ ప్రభుత్వం చెల్లెస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శకుంతల, సీసీ జనబాయి, సీసీ శ్రీనివాస్‌రెడ్డి, సిఎ సంజీవరెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి మీనాకుమారి, నాయకులు సత్యనారాయణ, భక్తుల కిషోర్, ఆకులపల్లి పాపయ్య, అశోక్‌రెడ్డి, నర్సింహా రెడ్డి, లక్మరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బి. సాయిలు, లోహిత్‌రెడ్డి, జనార్ధన్, ప్రభాకర్, కుమ్మరి లక్ష్మయ్య, రైతులు పాల్గొన్నారు.

వరంగల్ సభను విజయవంతం చేయాలి : మాజీ ఎమ్మెల్యే

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మనూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాల్సిన అవసరం కార్యకర్తలపై ఉందని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మనూర్‌లోని ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా చేసిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విఠల్‌రావుపాటిల్, మాజీ ఎంపిటిసి ముజేముల్, మాజీ సర్పంచ్‌లు, నాయకులు నాగేందర్, శివాజీరావు పాటిల్, జనార్ధన్‌రెడ్డి, సుధాకర్, చందర్‌పాటిల్, ప్రకాష్‌రావు, శివకుమార్, మన్నాన్, ముజీబ్, రాజేందర్ రావు, నర్సింలు, గడిల విఠల్, గాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ సభకు తరలిరండి : ఆదర్శ్‌రెడ్డి

బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకల గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఆదర్శ్‌రెడ్డి

రామచంద్రాపురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు ఉత్సాహంగా తరలాలని బిఆర్ఎస్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మంగళవారం ముత్తంగి పిఎస్ఆర్ గార్డెన్‌లో పటాన్‌చెరు పట్టణ, మండల పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ రజతోత్సవ సభకు తరలే విధానాలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జడ్పీటిసి సభ్యులు శ్రీకాంత్‌గౌడ్, బాల్‌రెడ్డి, నాయకులు శ్రీధర్‌చారి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను పరిశీలించిన అధికారులు

ఛిద్రుప్పలో ఉపాధి హామిపనులను పరిశీలిస్తున్న ఎంపిఓ మహీందర్‌రెడ్డి

కంది, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఛిద్రుప్ప, వద్దెనగూడ గ్రామాల్లో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం పనులను మంగళవారం ఎంపిఓ మహీందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిలో మహీందర్‌రెడ్డి ఎండలు మండుతున్నందున తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉపాధి కూలీలకు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుభాష్, ఉపాధి కూలీలు ఉన్నారు.

ముగిసిన హస్తకళ శిక్షణ



కార్పొరేటర్ సింధును సన్మానిస్తున్న దృశ్యం

రామచంద్రాపురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: భేల్ రామచంద్రాపురంలో తెలంగాణ హస్తకళా అభివృద్ధి సంస్థ డెవలప్‌మెంట్ కమిషనర్ మినిస్ట్రీస్ ఆఫ్ టెక్స్‌టైల్స్ నూఢిల్లీ వారి సహకారంతో నిర్వహించిన గురుశిష్య హస్త శిల్ప శిక్షణకార్యక్రమం మంగళవారంతో ముగాసాయి. 2 నెలలపాటు ఆప్లిక్ వర్క్ కళలో 30 మంది కళాకారులకు శిక్షణ నిర్వహించారు. శిక్షణ పొందిన కళాకారులకు రూ. 2 వేల విలువగల టూల్ కిట్‌లను తెలంగాణ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శైలజ రామయ్యర్, భారతీ నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డిలు అందచేశారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపిడిఓ

మునిపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మండల కేంద్రమైన మునిపల్లిలో గ్రామానికి చెందిన నరేష్ ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని మంగళవారం మండల అభివృద్ధి అధికారి హరినందనరిందనరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ హరినందనరావు మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం ఆయా గ్రామాల నుంచి నిత్యం ప్రజలు వస్తూ ఉంటారని, వేసవి కాలం కావడంతో దప్పిక అవుతుందని, చల్లని మంచినీటి కోసం ప్రజలు ఎదురుచూస్తారని, అలాంటి వారి కోసం చల్లని తాగునీరు అందించే చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని నరేష్‌ను కొనియాడారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా కార్యదర్శి ఏ పరమేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ రమేష్‌గౌడ్, మాజీ వార్డు సభ్యులు మహేందర్, తక్కడపల్లి సంగమేశ్వర్, బాలు, నవీన్, ప్రకాష్, పంచాయితీ కార్యదర్శి రాజ్‌కుమార్, రాము, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారం కేసులో నిందితుడి అరెస్ట్

కేసు వివరాలు తెలుపుతున్న సిఐ అనిల్‌కుమార్

జోగిపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మహిళపై అత్యాచారంచేసి బంగారు ఆభరణాలు చోరీచేసిన కేసును పోలీసులు ఛేదించారు. సిఐ అనిల్‌కుమార్ కథనం ప్రకారం... మనూరు మండలం బెల్లాపూర్ గ్రామానికి చెందిన పోతుల నరేష్‌రెడ్డికి వ్యభిచారులతో సంబంధం ఉంది. అతని మిత్రుడు సంవత్సరం క్రితం తనకు తెలిసిన ఓ మహిళకు ఫోన్ రీఛార్జ్ చేయాలని కోరగా, మిత్రుడి సూచన మేరకు ఆ మహిళ ఫోన్ రీఛార్జ్ చేసి, ఆ నెంబరును తన వద్ద సేవ్ చేసి ఉంచుకున్నారు. కాగా సదరు మహిళ ఈ నెల 10న జోగిపేటలో కొన్న చీర చినిగి ఉండటంతో మార్చేందుకు దుకాణానికి వచ్చింది. ఇదే సమయంలో పోతుల నరేష్‌రెడ్డి ఆ మహిళకు ఫోన్‌చేసి జోగిపేటకు వచ్చాడు. షాపులో ఆమెకు చీర ఇప్పించిన అనంతరం బలవంతంగా బైకుపై ఎక్కించుకుని జోగిపేటలోని వైన్స్‌లో మద్యంతీసుకెళ్లి అన్నాసాగర్ వద్ద మద్యం తాగి, అక్కడే ఆమెను బలవంతంగా అనుభవించాడు. అనంతరం ఆమెను తన స్వగ్రామమైన నాగులపల్లిలో వదిలేసేందుకు వెళ్లి రాత్రి ఆ గ్రామశివారులో ఆమె చెవి నుంచి కమ్మబుట్టలు లాక్కోవటంతో ఆమె చెవి తెగింది. దీంతో ఆమె భర్తకు ఫోన్‌చేసే ప్రయత్నం చేయగా ఫోన్ లాక్కుని, తనబైకులో నుంచి కత్తితీసి ఆమెను పొడించేందుకు ప్రయత్నించాడు. ఆమె తప్పించుకోవటంతో పక్కనే ఉన్న కాలువలోకి ఆమెను తోసేసి ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును లాక్కుని, అక్కడి నుంచి వెళ్లిపోయాడు. మార్గమధ్యలో ఆమె ఫోన్ స్విచ్‌ఆఫ్ చేసి పారేశాడు. ఇందుకు సంబంధించి సదరు మహిళ ఈ నెల 11న వట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఫోన్ కాల్స్ ఆధారంగా సమగ్ర విచారణ అనంతం మణికొండలో నివాసం ఉంటున్న పోతుల నరేష్‌రెడ్డిని అదపులోకి తీసుకుని విచారించగా, నేరం అంగీకరించారు. ఈ మేరకు అతనివద్ద నుంచి బంగారు చైను, కమ్మ బుట్టాలు, మిగతా వస్తువులు స్వాధీనం చేసుకోవటంతోపాటు మంగళవారంనాడు అతడిని అరెస్టుచేసి కోర్టులో రిమాండ్‌కు తరలించారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

సదాశివపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: అగ్నిప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అగ్నిమాపకశాఖ అధికారులు మంగళవారం అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో, జ్యోతి, మహేశ్వరి సినిమా థియేటర్ పరిసరాల్లో, కాసం షాపింగ్ మాల్‌లో అగ్ని ప్రమాదాలు జరుగకుండా, ప్రమాదాలు చోటు చేసుకుంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్ని మాపక అధికారి ఎస్ బిక్షపతి, సిబ్బంది ఆర్ రవికుమార్, టి శ్రీశైలం, ఎం రాజ్‌కుమార్, జె రవీందర్‌లు ఉన్నారు.

రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి : ఎడిఎ

ఎరువుల డీలర్లకు అవగాహన కల్పిస్తున్న ఏడిఎ వెంకటలక్ష్మి

కంది, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని సంగారెడ్డి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం సంగారెడ్డి, కంది మండల ఎరువుల దుకాణాల డీలర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఎ వెంకటలక్ష్మి మాట్లాడుతూ అవసరమైన ఎరువుల కొరకు ప్రతిపాదనలు పంపాలన్నారు. జీరో ఫార్మ్ ఇంక్లూషన్స్ ఎప్పిటికి అప్పుడు విధిగా చేసుకోవాలన్నారు. ఎరువుల వివరాలను ఈపోస్ యంత్రంలో పొందుపర్చాలన్నారు. దుకాణం లైసెన్సు కాపీలను దూకాణంలో డిస్పె చేయాలన్నారు. స్టాక్ రిజిస్టర్‌లో ఎరువుల వివరాలు కొనుగోలు ఆదారంగా ప్రతి నిత్యం నమోదు చేయాలన్నారు. నకిలీ విత్తనాలను ప్రోత్సాహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో కంది, సంగారెడ్డి మండలాల వ్యవసాయ అధికారులు శ్రీనివాస్, ఝాన్సీలక్ష్మిబాయి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రతిభ, డీలర్లు పాల్గొన్నారు.

పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలి : సిడిపివో

గుమ్మడిదల, ఏప్రిల్ 15ప్రభాతవార్త: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీడీవో జయరాం నాయక్ పాల్గొని పిల్లలను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు. అదేవిధంగా పిల్లలకు పౌష్టికాహారం అందించాలని టీచర్లను ఆదేశించారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారులు ప్రత్యేక దుస్తులు ధరించారు. ప్రైవేటుకు ధీటుగా అంగన్వాడీ కేంద్రాలు నాణ్యమైన విద్య అందించాలని, విద్య ద్వార బాలల భవితకు బంగారు బాటలు వేసే విధంగా ముందుకు సాగుతున్నాయని అన్నారు. తల్లి దండ్రులు ఈ విషయాన్ని గ్రహించి తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ చైర్మన్ ఉదయ్ కుమార్ పాల్గొని మాజీ సర్పంచ్ తులసి దాస్‌తో కలిసి చిన్నారులకు మెమోంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ కవిత, మాజీ వార్డు సభ్యురాలు లలిత, మంద భాస్కర్ రెడ్డి, ఎలుక కృష్ణ, అంగన్వాడీ టీచర్లు పోచమ్మ, శైలజ, గిరిజ, పుష్ప, మంగమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

కొండాపూర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: మండల పరిధిలోని అనంతసాగర్‌లో అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం అంగన్‌వాడీ నాలుగు కేంద్రాల చిన్నారులకు యానివల్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతసాగర్ మాజీ ఉప సర్పంచి ఇంద్రారెడ్డి చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందించారు. నేటి బాలలే రేపటి బావి పౌరులని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్‌లు సునంద, అరుణ, నాగరేఖ, సరిత, మాజీ విద్యా కమిటీ చైర్మన్ రామకృష్ణ, అంగన్‌వాడీ ఆయాలు తదితరులు ఉన్నారు.

నేడు నిజాంపేటలో కరెంటు అంతరాయం : ఎఇ

నిజాంపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో నేడు(బుధవారం) ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట మండల కేంద్రంలో నేషనల్ హైవే రోడ్డు పక్కన ఉన్నటువంటి స్తంభాలు మరియు ట్రాన్స్ ఫార్మర్ మరమత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.



డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

70వ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు

గుమ్మడిదల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త: మండల పరిధిలోని ప్యారానగర్, నల్లవల్లి ప్రాంతాలలో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ (ఎంఎస్‌డబ్ల్యూ) నిర్మాణానికి వ్యతిరేకంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారంతో 70వ రోజుకు చేరుకున్నాయి. గుమ్మడిదలలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద, నల్లవల్లి గ్రామంలో దీక్షలు కొనసాగుతున్నాయి. స్థానిక ప్రజలు, రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున ఈ దీక్షల్లో పాల్గొంటూ నిరసనను తెలుపుతున్నారు. రిలే నిరాహార దీక్షలో అనంతారం గ్రామ యాదవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, కుమార్‌గౌడ్, సదానంద రెడ్డి, మొగులయ్య, శ్రీనివాస్, మద్ది బాల్‌రెడ్డి, మోహన్ రెడ్డి, జె. బాల్‌రెడ్డి, బిక్షపతిరెడ్డి, యాదిరెడ్డి, గోపాల్, సూర్యనారాయణ, యాదయ్య, రాజు, రామిరెడ్డి, పెంటయ్య, మహేష్, వెంకటేష్, నర్సింగ్ రావు, ప్రవీణ్, సాయికుమార్, దుర్గయ్య, శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

పోచమ్మ తల్లికి బోనాల జాతర

అల్లాదుర్గం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మండల కేంద్రంలో శ్రీ భేతాళ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పోచమ్మ తల్లికి బోనాలను డప్పు చప్పుళ్లతో డోలు వాయిద్యాల నడుమ, బ్యాండ్ మేళాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారిని నైవేద్యంగా సమర్పించారు. గ్రామంలోని ఆయా ఇండ్ల నుంచి మహిళలు బోనాల ఎత్తుకుని సామూహికంగా గోవింద నామస్మరణతో ఆలయానికి చేరుకున్నారు. యువకులు, శివసత్తుల వారు నృత్యాలు చేస్తుండగా కొనసాగిన బోనాల ఊరేగింపు భక్తి పారవశ్యంతో కొనసాగింది. బోనాలతో ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయం చుట్టూ 5 ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాలను సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బోనాల ఊరేగింపు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగేలా ఆలయకమిటి బాధ్యులు తగు చర్యలు తీసుకోగా పోలీసులు బందోబస్తును నిర్వహించారు.

పటాన్‌చెరులో 272 చెక్కుల పంపిణీ

పటాన్‌చెరు, ఏప్రిల్ 15,ప్రభాతవార్త: కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు నేడు నిరుపేదలకు వరంగా మారాయని శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో 272 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన రెండు కోట్ల 72 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ ప్రభాకర్, మాజీ జడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానంద్, వెంకట్ రెడ్డి, షేక్ హుస్సేన్, ఆయా మండలాల తహసిల్దార్లు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న స్వామి ఉత్సవాలు

హవేలీఘనపూర్, ఏప్రిల్ 15,ప్రభాతవార్త: మండల పరిధి ఔరంగబాద్‌లో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మల్లన్న స్వామి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు మల్లన్నకు నాగేల్లి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జెన్‌టియులో టెక్నికల్ 2కె25 పెస్ట్

చౌటకూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవాలను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నిర్వహించే 13వ టెక్నికల్ 2కె25 పెస్ట్ ఉత్సవాలను మంగళవారం ప్రారంభం అయ్యాయి. ప్రిన్సిపాల్ నరసింహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయా విభాగాలకు సంబంధించిన ఇన్వేస్టిగేషన్‌ను ప్రారంభించారు. మూడు రోజుల పాటు కొనసాగే కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు విద్యార్థులు ప్రాజెక్టుల రూపంలో తీయరు చేసి ప్రదర్శించనున్నారు. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఎర్త్‌క్విక్ రెసిస్టెంట్ బిల్డింగ్ దాని పనితీరు, భూకంపాలకు సంబవించినప్పుడు భవనాలు ఎలా తట్టుకోవాలో అవిష్కరణలో ప్రదర్శించారు. ఈ నెల 16, 17 తేదీలలో పలు ఈవెంట్‌లు జరుగనున్నాయి. ఈ నెల17న ఫెస్ట్ ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాఘవేందర్‌రావు, ఆయా విభాగాధిపతులు, సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ డిపార్టుమెంట్ అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సుల్తాన్‌పూర్ జేఎన్టీయూ కళాశాలలో ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ నరసింహ

నిజాంపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాల్లో రెడ్‌క్రాస్ సేవలు ప్రశంసనీయం

హెల్త్ క్యాంపు శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

గ్రామీణ ప్రాంతాల్లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చేస్తున్న సేవా కారక్రమాలు ప్రశంసనీయమని ఎస్ఐ బండి రాజేష్ కొనియాడారు. మంగళవారం నిజాంపేటలో తూప్రాన్ వివిఎస్‌టి ఇండస్ట్రీస్ సహకారంతో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించాడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. నిజాంపేట గ్రామంలో మెగా వైద్య క్యాంపును నిర్వహించడం శుభ పరిణామం అని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మళ్లీ నిజాంపేట మండలంలో కొనసాగిస్తే తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. అనంతరం రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాస్‌రావు, జిల్లా చైర్మెన్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు, మెగా వైద్య క్యాంపులు, ఇతర సేవాకార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కాగా నిజాంపేట గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య క్యాంపుకు అక్కడి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. మల్లారెడ్డి ఆసుపత్రికి చెందిన డాక్టర్లు ఉమేష్, రఘుప్రసాద్, సాయి సురమి, అభినవ్, చంద్రశేఖర్, ఆరుణ్ కాంత్‌రెడ్డి, ప్రణీత, శ్రీచరిత్ర శిబిరములో పాల్గొని పేషెంట్లకు వైద్య సేవాలు అందించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో ఇంచార్జి తహసిల్దార్ రమ్యశ్రీ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రీతి, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి డి.జి.శ్రీనివాస్‌శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, మద్దెల సత్యం, దామోదర్‌రావు, లక్ష్మణ్ యాదవ్, వంగరి కైలాస్, తోట శ్రీనివాస్, ఎన్. మాధవరెడ్డి, జి. తిరుపతి, జి. స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావిపల్లి అమర సేనారెడ్డి, పంజ మహేందర్, సుధాకర్‌తో పాటుగా పప్పుల సిద్దరాంరెడ్డి, నరేందర్, వినయ్‌గౌడ్, ఎస్. తిరుపతి, మహేష్, తమ్మలి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రేశ్వరుడిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

వీరభద్రేశ్వరుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

న్యాల్‌కల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని మరియంపూర్ గ్రామంలోగల శ్రీవీరభద్రేశ్వరస్వామి జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాలను పురస్కరించుకుని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆలయానికి చేరుకోగా ఆలయ కమిటీ అధ్యక్షులు, సభ్యులు స్వాగతం పలికి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్పూర్ రవీందర్, మాజీ మండల అధ్యక్షులు ఎల్‌చెల్ నర్సింహారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు రవికుమార్, మాజీ సర్పంచ్ రాజు పాటిల్, మల్‌రెడ్డి, నాయకులు మిథున్‌రాజ్, లోకేష్ పాటిల్, అశోక్ పాటిల్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

దేవిదాస్‌ను పరామర్శించిన చంద్రశేఖర్‌రెడ్డి

కంగ్టి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎన్కెమూరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవిదాస్ కుమారుడు అనారాగ్యంతో హైదరాబాద్ మదీనాగూడలోని అర్చన అసుపత్రిలో చికిత్స అందుకుంటున్నట్లు తెలుసుకుని మంగళవారం డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకుని పరామర్శించారు. దేవిదాస్ కుమారుడి ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి డాక్టర్లను అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్స అందచేయాలని డాక్టర్లకు చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. అండగా ఉంటామని దేవిదాస్‌కు చంద్రశేఖర్‌రెడ్డి భరోసా కల్పించారు. చంద్రశేఖర్‌రెడ్డి వెంట అంజప్ప, శరణప్ప పవన్ తదితరులు ఉన్నారు.

కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ

మునిపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 44 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం ఏఎంసి చైర్మన్ మంతురి సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లోడి సతీష్‌ల ఆధ్వర్యంలో పంపిణి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ గంగాభవాని, మాజీ ఎంపిపి అధ్యక్షులు రాంరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు పాండు, కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

లింగాపూర్‌లో కేంద్ర పథకాలను తెలుపుతున్న నీలి నాగేష్ తదితరులు

నర్సాపూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్